www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 22 ఆగస్టు 2024 తెలంగాణ ప్రాంతీయం



# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పనిచేయాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత అధికారులదేనని, అధికారులు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు, రుణమాఫీ, నూతన రుణాల పంపిణీ, చేనేత కార్మికుల సమస్యలు, గృహ జ్యోతి పథకం ఆర్టిసి విద్యాశాఖ మున్సిపల్ ఎక్సైజ్ పంచాయతీరాజ్ మిషన్ భగీరథ దేవాదాయశాఖ వనమహోత్సవం, నిమ్జ్ భూసేకరణ తదితర అంశాల పై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మంత్రి సురేఖ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దేవాదాయ భూములను సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ భూములలో దేవాలయాలకు ఉపయోగపడే విధంగా అవసరమైన మొక్కలను పంపిణీ చేసి, నాటించాలని అధికారులను ఆదేశించారు అధికారులు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లాలో ఆరు గ్యారెంటీ లా అమలు, వివిధ శాఖల పనితీరుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం పూర్తయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నాలుగు నెలలకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ఆయా శాఖలలో అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ మైనింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి దామోదర రాజనర్సింహ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి -మిగతా 2లో

# హద్దు మీరిన ఆర్ఎంపీ వైద్యం





- మునగాల మండల కేంద్రంలో
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- నియంత్రించే అధికారులే లేకపాయే..
- విరివిగా యాంటీబయాటిక్స్ వాడకం..
- అధిక డోస్ మందులను రోగులకు వినియోగిస్తున్న వైనం..
- క్లినిక్‌లతోపాటు, మెడికల్ షాపు, ల్యాబ్ ల నిర్వహణ
- రోగుల జేబులకు చిల్లు పెడుతూ
- వేల రూపాయలు ఆర్జిస్తున్న ఆర్ఎంపీలు

**మునగాల, ఆగస్టు 21 (నినాదం న్యూస్):**

పల్లెల్లో, గ్రామాల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీలే.... దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీలకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు

# తిండికి తిప్పలై కొట్టుమిట్టు ఆడుతున్న ప్రతాపగిరి

**- గ్రామపంచాయతీ సిబ్బంది విధులు బహిష్కరణ**
**- వారం రోజులు బయటికి కూలి పనికివెళ్తాము**
**- వారం జిపికి వస్తాం**

**కాటారం ఆగస్టు 21 నినాదం న్యూస్**

ప్రతాపగిరి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు గత పది నెలల నుండి ఇవ్వకపోవడం ప్రతిరోజు రాత్రి పగలు పని చేయాలి అంటున్నారు. కానీ జీతం మాత్రం ఇవ్వడం లేదు పది నెలల నుండి ఏ అధికారికైనా రాకపోతే పని చేస్తారా అని అదే దళితులమై ఈపారిశుద్ధ్య పను లు చేస్తే ఏ ప్రభుత్వమైనా మమ్మల్ని చిన్న చూపు చూస్తుందని మేము ఆవేదన వ్యక్తం చేస్తున్నా ము. ఏ అధికారిని అడిగిన మా దగ్గర ఏం లేదు మేము కొట్టాము అని10 నెలల నుండి గడుపు కుంటూ వస్తున్నారు కూటికోసం పని చేస్తే కుటుం బం పోషించడానికి ఎంత ఇబ్బంది అవుతుందో ప్రభుత్వం తెలుసుకోవాలి. ఈ ప్రభుత్వం పంచా యతీ సిబ్బందికి 150 కోట్లు విడుదల చేశామని.

పేపర్ ప్రకటనలు ఇచ్చారు ప్రకటనకే తప్ప ఏమి ఉపయోగం లేదని మేము వారం రోజులు రైతు లకు కూలి పనికి వెళ్తాము వారం రోజులు గ్రామ పంచాయతీ పనికి వస్తాము. ఓ పక్క పంచాయతీ కార్యదర్శి ఉదయం పనిలో నిమగ్నమై ఉండాలి అని చెబుతున్నారు జీతం



మాత్రం ఇవ్వడం లేద ని బుధవారం విధులు బహిష్కరించాము జీతం ఇస్తే పనికి వస్తాము లేకుంటే విధులకు రమ్మని ఇ బ్బందులకు గురిచేస్తున్నారు. పంచాయతీ కార్య దర్శి మెమోరండం ఇవ్వడం జరిగింది. పూర్వం నుండి పలు ప్రభుత్వాలు బిల్ కలెక్టర్ కారోబార్ వ్యవస్థతీసుకువచ్చి పంచాయతీ రికార్డు తమ దగ్గరనే ఉండేది గత ప్రభుత్వం అందరూ ఒకటే అని మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చింది ము ఖ్యమంత్రి పదవి నుంచి వార్డు మెంబర్ పదవి ఇవ్వాలని. జీవోకూడా విడుదలచేయాలని. పలు వురు కార్మికులు కోరుతున్నారు. కరోనా టైంలోఎం తఇబ్బంది ఉందో ఎంత భయంక రమైనసంఘట నలు జరిగాయో మీకు తెలియదని ఆవేదన వ్య క్తంచేశారు. వెంటనే మా జీతాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# రుణమాఫీపై రైతులు ఆందోళన చెందొద్దు

- 2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ కాలేదు
- రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి
- మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రెట్కతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని



రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, -మిగతా 2లో

# హద్దు మీరిన ఆర్ఎంపీ వైద్యం

(మొదటిపేజీ తరువాయి..)

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.

**విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం**

కొందరు ఆర్ఎంపీలు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రిఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు**

సూర్యాపేట, ఖమ్మం జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన ఆర్ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు.

**ప్రాణాలు తీస్తున్న వైద్యం...**

కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన ఆర్ఎంపీలు.. డాక్టర్ల అవతారం ఎత్తి వచ్చి రాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన ఆర్ఎంపీలు.. డాక్టర్ల అవతారం ఎత్తి వచ్చి రాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చిన్నచిన్న గాయాలు అయితే కట్లు కట్టడం, జ్వరం వస్తే ప్యారసెట్మాల్ టాబ్లెట్ ఇవ్వడం వరకే ఆర్ఎంపీలు పరిమితం కావాలి. కానీ స్టెత స్కోప్ మెడలో వేసుకొని రోగులను పరీక్షిస్తున్నారు.. ఆర్ఎంపీ లకు కేవలం ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలనే నిబంధనలు వున్నా. రోగి సమస్య పెద్దదిగా ఉంటే అందుబాటులో ఉన్న పెద్ద హాస్పిటల్ కు రిఫర్ చేయాలి కానీ.. నియమ నిబంధనలు పక్కన పెట్టి ప్రిస్క్రిప్షన్ ప్యాడ్స్ ముందు పెట్టుకొని మందులు, ల్యాబ్ టెస్ట్ లు,స్కానింగ్ లు రాసేస్తున్నారు. అంతటితో ఆగకుండా వారి రూమ్స్ లో బెడ్స్ వేసి బాటిల్స్ పెట్టి ఫ్లూయిడ్స్ పెట్టడం,యాంటీ బయటిక్ ఇంజెక్షన్లు డైరెక్ట్ గా ఇవ్వడం లాంటివి చేస్తున్నారు. రోగి పరిస్థితిని బట్టి ఫ్లూయిడ్స్ అవసరమా లేదా అని ఆలోచించి ఫ్లూయిడ్స్ పేట్టల్సి ఉంటుంది. రోగికి యాంటీ బయాటిక్స్ ఇవ్వడానికి ఎంబీబీఎస్ డాక్టర్ లే ఒకటికి రెండు సార్లు అలోచిస్తారు. కానీ ఆర్ఎంపీలు మాత్రం అవేవీ ఆలోచించకుండా వారి దగ్గరికి వచ్చిన పేషంట్లకు ఇంజక్షన్ లు, ఫ్లూయిడ్స్ ఎక్కిస్తూ ఇంజక్షన్‌కు ఒక రేటు, ఫ్లూయిడ్‌కి ఒక రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. క్లినిక్‌కు వచ్చిన పేషెంట్ కు రెండు రోజులు వీరే చికిత్స అందించి అనంతరం తగ్గలేదు పెద్ద హాస్పిటల్‌కు వెళ్ళండి అని చెబుతూ... మరలా నాకు తెలిసిన హాస్పిటల్ ఉంది, అంత నేనే చూసుకుంటా అని చెప్పి రోగులను మభ్య పెట్టి ప్రైవేట్ హాస్పిటల్లకు రిఫర్ చేస్తున్నారు. అడ్కడికి వెళ్లిన అనంతరం పేషెంట్ అడ్మిట్ అయ్యి డిశ్చార్జ్ అయ్యే వరకు అయిన హాస్పిటల్,ల్యాబ్,స్కానింగ్ బిల్‌లపై డాక్టర్ వద్ద నుండి దండుకుంటున్నారు. ఈ పద్ధతితో కోదాడ, ఖమ్మంలలో చాలా వరకు ఆర్.ఎం.పి ల పైన ఆధార పడి నడుస్తున్న పెద్ద హాస్పిటల్లు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నాయి. డబ్బు సంపాదించాలన్న కోరికతో ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు ఆర్ఎంపీలు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులతో చేతులు కలిపి వారి క్లినిక్‌కు పేషన్ట్స్ రాగానే వారిని మాయ మాటలతో మభ్య పెడుతున్నారు.ఇలా ఆర్ఎంపీల మాయ మాటలు నమ్మి హాస్పిటల్ లో అడ్మిట్ అయి లక్షల్లో నష్ట పోయిన వారు చాలా మంది ఉండగా, ఆర్ఎంపీ చేసిన వైద్యానికి ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు.

**ఆర్ఎంపీల వైద్య సేవలపై పటిష్ట నిఘా అవసరం**

రోగులకు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయవలసిన ఆర్ఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేస్తున్నా... అర్హత లేకపోయినా క్లినిక్ లు, బెడ్స్ ఏర్పాటు చేసి ట్రీట్మెంట్ చేస్తున్నా... తమ ఇష్టం వచ్చినట్లుగా మందులు వాడుతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా... ల్యాబ్, మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా.... వీరిపై సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు తనిఖీలు నిర్వహిస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఇదిగో ఇలాంటి శంకర్ దాదా ఎంబీబీఎస్‌లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు. ప్రతి గ్రామంలో ఉన్న ఆర్ఎంపీలపై నిఘా ఉంచి నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు చేస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు అందచేత



**అల్వాల్, ఆగస్టు 21 (నినాదం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వంఅందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకము బాగున్నప్పటికీ విద్యార్థులు తినడానికి ప్లేట్స్ ని ఇంటి దగ్గర నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి అన్ని పాఠశాలలో ఉంది.అలాంటి ఇబ్బందిని గ్రహించి కౌకూర్ లోని విల్లాస్ప్రింగ్ లో నివసించే శ్రీరామ్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, శ్రీహరి రిటైర్డ్ ఎమ్మార్వో అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో 300 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పాఠశాలకు స్వయంగా విచ్చేసి తన 75వ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణమూర్తి మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులకు ప్లేట్స్ ఇవ్వడం వల్ల ఎన్నో రోజులుగా ఉన్న ఇబ్బంది తొలగిందని తెలియజేశారు. ఈ ప్లేట్స్ పాఠశాలలో పెట్టి ప్రతిరోజు వాళ్ళు శుభ్రపరచుకొని వాడుకునే విధంగా చర్యలు తీసుకుంటానని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

(మొదటిపేజీ తరువాయి..)

అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారు ల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు. సాంకేతిక లోపాల వల్ల రుణమాఫీ అందని రైతులు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని చెప్పుడు మాటలు విని ఆందోళన పడొద్దని ఆయన తెలిపారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని అరచేతుల బెల్లం పెట్టి మోచేతిని నాకించారని నాడు రైతుల చేతికి సంఖ్యలు వేసి న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేడు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఏడు మాసాలు అయ్యిందని, ఏడు మాసాల నుంచి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలని, అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుకు అధికారులు ప్రతి నెల లేదా రెండు నెలలకోసారి సమీక్ష నిర్వహించుకుని ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏమేమి అందిస్తున్నాం..ఇంకా ఏమేమి అందించాలని శాఖల వారీగా మినిట్స్ రాసుకుని అమలు చేయాలని సూచించారు. అంతే కాకుండా అక్రమ మైనింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని దాని కోసం జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమం లో టీజీఐడిసీ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్ రావు, సంజీవరెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు

**మునగాల,ఆగస్టు 21 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రం గణపవరం రోడ్డులో ఉన్న కస్తూర్బా పాఠశాలలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో పిల్లలకు సీజనల్ వ్యాధులు, ఆరోగ్య సంబంధిత విషయాలపై బుధవారం అవగాహన సదస్సుని నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో దీన్ దయాల్ లు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ ల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండి, శరీర ఆరోగ్య దృష్ట్యా ఏమైనా అసౌకర్యానికి గురైనట్లయితే లేదా అసౌకర్యం అనిపిస్తే అందుబాటులో ఉన్న డాక్టర్ దగ్గరికి వెళ్లి సూచనలు సలహాల తో పాటు వైద్యం చేపించుకోవాలని, ఒకవేళ స్కూల్లో ఆసౌకర్యంగా ఉందని భావిస్తే స్కూల్ లో ఉన్న ఉపాధ్యాయులకు తెలియజేసి తగు సూచనలు తీసుకోవాలని, అదేవిధంగా మీరు నివసిస్తున్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందువల్ల మీ పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విస్తృతంగా ప్రబలుతున్న వైరల్ ఫీవర్ లపై అప్రమత్తంగా ఉంటూ, వైరల్ ఫీవర్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్టల్ లలో బ్లీచింగ్ పౌడర్ ను



చల్లించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ ఆరోగ్య సిబ్బంది, పంచాయతీరాజ్ గ్రామపంచాయతీ సిబ్బంది, కస్తూరిబా పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తూమును బంద్ చేసిన అగంతక రైతులు





**మునగాల,ఆగస్ట్ 21 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రం స్థానిక నాగార్జునసాగర్ ఎడమ కాలువ సమీపంలో ఉన్న ఫస్ట్ లిఫ్ట్ సమీపంలో రైతుల సాగునీటి కోసం కోసం ఏర్పాటుచేసిన తూమును బందు చేసి, పొలాలకు సాగునీటికి కొందరు అంతరాయం కలిగిస్తున్నారని బుధవారం నినాదం న్యూస్ కి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేవలం ఈ తూము ద్వారా వచ్చే నీటి సరఫరా కింద దాదాపు 100 నుంచి 150 ఎకరాలు పారే అవకాశం ఉందని, అటువంటి ఆవకాశాన్ని కొందరు అగంతక రైతులు బందు చేయడంతో పాటు గూనలలో రాళ్లు వేసి నీటిని రాకుండా చేస్తున్నారని... ఈ నీటిపై ఆధారపడి సాగు సాగుచేసిన రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని.... ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులు గుర్తించి, గమనించి తమకు ఈ తూము ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. సమీపంలోనే నీటి సౌకర్యం ఉన్న... తమ పొలాలకు సాగునీరు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మునగాల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**మునగాల,ఆగస్టు 21 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రంలో శాలివాహన కులానికి చెందిన మడిపడు యల్లయ్య గత పది రోజుల క్రితం మరణించడం జరిగింది. బుధవారం అతని పెద్దకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సభ్యులు యల్లయ్య కుటుంబ సభ్యులకు 20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మునగాల శాలివాహన సంఘం... గ్రామంలో ఉన్న కుమ్మరి కుల సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ... కులంలో బీదవారికి ఎటువంటి కష్టం వచ్చినా.... సంఘం తరఫున ఆర్థిక తోడ్పడుతోపాటు, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల శాలివాహన సంఘ సభ్యులు సిరికొండ అంతులు, సిరికొండ రాజేష్, పాల బిందెల నాగయ్య, సిరికొండ అంజయ్య,చంద్రయ్య, పాల బిందెల చిరంజీవి తోపాటు యల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలవస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలి

**- గంధం సైదులు**

**మునగాల, ఆగస్టు 21 (నినాదం న్యూస్) :**

మునగాల మండల కేంద్రం నేషనల్ హైవే 65 పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో శిథిలావస్థలో, కూలడానికి సిద్ధంగా ఉన్న ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ ను వెంటనే కూల్చివేయాలని మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత 60 నుంచి 70 ఏళ్ల క్రితం నడిగూడెం జమిందార్ రాజా నాయిని వెంకటరంగారావు బహుదూర్ తన విశ్రాంతి కోసం భవనాన్ని ఇక్కడ నిర్మించుకున్నారని, ఆ తర్వాత ఈ భవనంలో ప్రాథమిక వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారని... కాలక్రమైన ఈ భవనం శిథిలావస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉందని, అట్టి భవనాన్ని పూర్తిగా కూల్చివేసి ఆ స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. రాను అట్టి బిల్లింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాని పక్కనే మరో బిల్లింగ్ ను నిర్మించగా సిబ్బంది అందులో సేవలు అందిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం ప మునగాల ప్రాథమిక వైద్యశాలకు రూ కోటి 56 మంజూరై కొత్త బిల్డింగ్ నిర్మాణం చేసినందున ముందు ఉన్న శిథిలావస్థలో ఉన్న భవనాన్నికూల గోడితే కొత్త



బిల్డింగ్ ఓపెనింగ్ ఏర్పాట్లు జరుగుతాయని,తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి కులేందుకు సిద్ధంగా ఉన్న ఉన్న భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ఉత్తం దంపతులను విమర్శించే అర్హత బొల్లంకు లేదు

**- బట్టు శ్రీహరి ఓయూ టీజేఏసీ చైర్మన్**

**కోదాడ,ఆగస్టు 21(నినాదం న్యూస్):**



కోదాడ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రేట్లు విమర్శించే కనీస అర్హత మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు లేదని పదవుల కోసం పార్టీల వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్ముకున్న వారిని పంగనామాలు పెట్టిన ఘనత ఆయనందని ఓయూ టీఎస్ జేఏసీ చైర్మన్ బట్టు శ్రీహరి నాయక్ అన్నారు. బుధవారం కోదాడ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో అదృష్టం కొద్ది స్వల్ప మెజార్టీతో గెలిచి నియోజకవర్గాన్ని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా గంజాయి కేంద్రంగా మార్చిన బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తం దంపతు లను విమర్శించడం దయాలు వేదాలు వెళ్ళినట్టు ఉందన్నారు. కోదాడ ప్రాంత ప్రజల మల్లయ్యను మరిచిపోయి 8 నెలలు దాటిందని ఇప్పుడు సొంత గ్రామాల్లో వార్డు సభ్యుడు కూడా గెలవడని అన్నారు. కోదాడలో మట్టిని ఇసుకను అమ్ముకున్న నీచ బుద్ధి మల్లయ్యదని రియల్ ఎస్టేట్ వెంచర్ లో నుంచి డబ్బులు వసూలు చేసే ప్రజల చేత చిత్కారానికి గురైన మల్లయ్య యాదవ్ నాలుకను అదుపులో పెట్టుకోవాలని లేని పక్షంలో తగిన విధంగా బుద్ధి చెప్పడానికి ఓయూ జెఏసి సిద్ధంగా ఉందన్నారు.

# సరోజనమ్మ చిరస్మరణీయురాలు

## సరోజనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

స్వర్గీయ మహావాది సరోజినీ దేవి (సరోజనమ్మ) అందరికీ చిరస్మరణీయురాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల స్వర్గస్తురాలైన సరోజనమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆమె కుమారులు మహావాది సుధీర్, సతీష్, విజయ్, కుమార్తె రమాదేవిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని శ్రీధర్ బాబు వ్యక్తం చేశారు. సరోజనమ్మ చాలా సౌమ్యురాలని, అందరినీ ప్రేమతో పలకరించే ఆమె లేని లోటు కుటుంబ సభ్యులు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన కుటుంబ సభ్యుల ఓదార్చారు. ఈ సందర్భంగా సరోజనమ్మ కుమారులు ప్రముఖ కామెంట్ లెటర్లు, స్పోర్ట్స్ అనలిస్ట్ సుధీర్ విజయ్ లతో ఆమె జ్ఞాపకాలను పంచుకున్నారు. సరోజినమ్మ భర్త స్వర్గీయ మహావాది నరసయ్య ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ శ్రీరంభట్ల సంతోషి, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరంభట్ల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మూల పురుషోత్తం రెడ్డి, పెంటర్ రాజు తదితరులు ఉన్నారు.



# వీధి దీపాలు లేక అవస్థలు...

**కోదాడ,ఆగస్టు 21 (నినాదం న్యూస్):**

అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కొన్ని వార్డులలో వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



# జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని రామన్నపేట కు చెందిన గుండు సరోజన, బ్రహ్మదేవుల శివలింగంకు ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడు వృద్ధుడు అవ్వడం సహజం కానీ భగవంతుడు ఇచ్చిన మానవ జన్మకు చరితార్థం చేసుకోవడం అనేది ముఖ్యమని, అలాగే సరోజిని, సోమలింగం చేసినటువంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను వివరించడం జరిగినది. అన్ని జన్మలో కెల్లా మానవ జన్మ అనేది శ్రేష్టమై నదని, సామాజిక సేవ కొరకు అట్టడుగు వర్గాలకు సేవ చేయడంలో ఉన్నటువంటి ఆనందము వర్ణా నారతీయమైనదని, పుట్టడం అనేది గిట్టడం కొరకే కానీ ఈ జన్మను సార్థకత చేసుకొని భావితరాల వారికి మార్గదర్శకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ మెంబర్లు మంతెన రాజేష్, రామ శ్రీనివాసులు, తాడేపల్లి రాజేశ్వరరావు, ప్రకాష్, వనజ, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో దొంగ

**- 24 గంటల్లోనే దొంగను పట్టుకున్న జమ్మికుంట పోలీసులు...**

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

జమ్మికుంట పట్టణంలో మంగళవారం ప్రవంతి జూనియర్ కళాశాల పక్కన గల గుడివాడ పుల్లారావు బజ్జీల బండి వ్యాపారి ఇంట్లో దొంగతనం జరిగిన సంగతి తెలిసిందే. ఘటన స్థలాన్ని కరీంనగర్ క్లూస్ టీం సీఐ శ్రీధర్ స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వేలిముద్రల నిపుణులు పలు ఆధారాలు సేకరించారు. దొంగతనం జరిగిన ఇంట్లో ఉన్న సి సి టీవీ పుటేజీ ఆధారంగా నిందితున్ని స్థానిక పోలీసులు గుర్తించి కస్టడీలోకి తీసుకున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. దొంగతనం చేసిన వ్యక్తి పట్టణంలోని శాలవాడకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తుంది.? నిందితుడు నుండి మరింత సమాచారం రాబట్టడం కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



# అంతరిక్ష దినోత్సవంను అన్ని పాఠశాలలు నిర్వహించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(నినాదం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అన్నీ యాజమాన్యాలపరిధి లోని పాఠశాలల యాజమాన్యంలు ఆగస్టు 23వ తేదీని "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా నిర్వహించాలని భారత ప్రధాని ప్రకటించారని, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లు తప్పని సరిగా ఈ వేడుకలను నిర్వహించాలని జిల్లా విద్య శాఖ అధికారి పార్సి అశోక్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రయాన్-3 మిషన్ విజయాన్ని స్మరించుకోవడానికి ఈ మిషన్ ఆగస్టు 23, 2023న 'శివశక్తి పాయింట్‌లో విక్రమ్ ల్యాండర్‌ను సురక్షితంగా, సాఫ్ట్‌గా ల్యాండింగ్ చేయడం, చంద్రుని ఉపరితలంపై ప్రజ్ఞాన్ రోవర్‌ని మోహరించడం జరిగిందని,ఆగస్టు 2024 నెలలో తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వేడుకలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 కోసం ప్రతిపాదిత థీమ్ "చంద్రుని తాకేటప్పుడు జీవితాలను తాకడం: భారతదేశ అంతరిక్ష సాగా".. అంతరిక్ష సాంకేతికత, దాని అనువర్తనాల పట్ల దేశంలోని యువతను నిమగ్నం చేయడం, ప్రేరేపించడం ఈ వేడుకల లక్ష్యంఅని తెలిపారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా, పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం, భారత ప్రభుత్వం ఈ క్రింది కార్యకలాపాలతో దేశవ్యాప్తంగా ఆకర్షణీయమైన, విద్యా కార్యక్రమాల ద్వారా భారతదేశ యువతలో అంతరిక్ష పరిశోధనల పట్ల జీజ్ఞాష ను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ "భారత్ ఆన్ ది మూన్" పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి, వివిధ కార్యకలాపాలను యాక్సెస్ చేయాలిని కోరారు. ఆగస్టు 22/23 తేదీలలో 2024న అన్ని పాఠశాలలు, డైట్ కళాశాలలలో ప్రత్యేక తరగతులు/వర్క్‌షాప్‌లు/ ప్రదర్శనలు/ లెక్చరర్‌లను నిర్వహించడం, చంద్రయాన్ మాడ్యూల్స్, ఆదిత్య వంటి ఇస్రో అంతరిక్ష విజయాలు, అంతరిక్ష, సాంకేతికత మొదలైన వాటి ఆధారంగా. చంద్రయాన్ ఉత్సవ్ మాడ్యూల్స్, వెబ్ **సైటులో అందుబాటులో ఉన్నాయి:** ఉపాధ్యాయులు స్థలానికి సంబంధించిన నమూనా భవనాన్ని, సంబంధించిన అంశాలపై అన్ని పాఠశాలలు డైట్ కళాశాల లలో క్విజ్ పోటీలు నిర్వహించడం.

**స్పేస్ సైన్స్. ఉదాహరణకు:** ఇండియన్ స్పేస్ ప్రోగ్రామ్, బేసిక్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ %డ% అప్లికేషన్లు పోస్టర్ తయారీపై పోటీలను నిర్వహించడం స్పేస్ సైన్స్ లో పోస్టర్ల కోసం అంశం ఉదాహరణకు: "అంతరిక్ష సాంకేతికత, దాని అనువర్తనాల గతం, వర్తమానం మరియు భవిష్యత్తు" పోస్టర్ చేతితో తయారు చేయాలి పోస్టర్ యొక్క కంటెంట్/కాన్సెప్ట్ అసలైనదిగా, సృజనాత్మకంగా ఉండాలి

అన్ని రకాల ఆర్ట్ సామాగ్రి (పెన్సిల్, క్రేయాన్స్, స్కెచ్ పెన్, వాటర్/ఆయిల్/పోస్టర్ కలర్స్ మొదలైనవి) ఉపయోగించవచ్చు. జాతీయ అంతరిక్ష దినోత్సవం రోజున, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డైట్‌ల ప్రిన్సిపాల్‌లు అంతరిక్ష థీమ్‌పై ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ మోడ్‌లో విద్యార్థులను ఎంగేజ్ చేయడానికి ఒక ప్రముఖ వ్యక్తిని ఆహ్వానించవచ్చు.

చంద్రయాన్ మాడ్యూల్స్ ఆధారంగా ఆన్‌లైన్ క్లాస్ కోసం ఎన్. సీ.ఇ. ఆర్ టి.ఒక ప్రత్యేక 30 నిమిషాల వీడియోను అభివృద్ధి చేస్తోంది, లింక్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడుతుంది మరియు ఇది 23 ఆగస్టు, 2024న ప్లే చేయబడుతుంది. మ్యాగజైన్ స్పేస్ థీమ్‌తో మొదటి సంచికను రూపొందించింది. పై సమాచారాన్ని ఎన్ సీ ఇ ఆర్ టి వెబ్‌సైట్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. కనుక, జిల్లాల్లోని అన్నీ యాజమాన్య ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపల్స్‌కు తెలియజేయునది, పైన పేర్కొన్న కార్యకలాపాలను జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఆగస్టు, 22, 23 వ తేదీలలో నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. తమ పాఠశాలల్లో నిర్వహించిన కార్యకలాపాల సమాచారాన్ని/ ఫోటోలు/ వీడియొలు/ రీల్స్ తయారుచేసి నివేదిక రూపంలో తయారు చేసీ ఎస్ సీ ఇ ఆర్ టి తెలంగాణ వారి మెయిల్,నివేదికతో పాటు ఆగస్టు 24, 2024న లేదా అంతకు ముందు పంపించాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కటుకము మధూకర్ ను సంప్రదించగలరని తెలిపారు.

## జాతీయ జానపద దినోత్సవ వేడుకలకు

# సతీష్ మహిళా డప్పు కళా బృందంకు ఆహ్వానం

**గరిడేపల్లి, ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మహిళా డప్పు కళా బృందానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, అందె మ్యూజిక్ అకాడమీ ద్వారా ఆహ్వానం అందడంతో బుధవారం వైజాగ్ కీ బయలుదేరారు. ఈ సందర్భంగా డప్పు కళా బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్‌లో జాతీయ జానపద దినోత్సవ వేడుకలకి తమ బృందానికి ఇంత చక్కని అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,మామిడి హరికృష్ణ,అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్‌కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామనీ మా డప్పు నృత్య ప్రదర్శన యావత్తు ప్రపంచానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా చూపిస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకి కళాబృందం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. మండలానికి మంచి పేరును తీసుకువస్తున్న మహిళా డప్పు కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళా డప్పు బృందం కళాకారులూ పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు ఎందుకు

**రుణమాఫీ చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటాం**

**రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఎదురు చూస్తున్నాం**

**న్యాయం జరగకపోతే ఆందోళనలు తప్పవు**

**రుణమాఫీ కానీ రైతు కాసర్ల రాములు ఆవేదన**

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు విని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించామని గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే సంతోషపడ్డామని కానీ రైతు రుణమాఫీ విషయంలో మాత్రం కొర్రీలు ఎందుకు పెడుతున్నారో రైతుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారో అర్థం కావడం లేదని జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన కాసర్ల రాములు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు 5 ఎకరాల పొలం ఉన్నదని బ్యాంకులో రెండు లక్షల ఇరవై వేలు అప్పు ఉండగా 20వేల రూపాయలు చెల్లించినామని ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే తిరిగి రుణం పొంది వ్యవసాయం చేద్దామనుకున్న సన్నకారు రైతులకు ప్రభుత్వం మొండి చేయి చూపెట్టడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటేనే ప్రజలు తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించినారని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుల కళ్ళల్లో ఆనందం చూడవచ్చు అన్న ఆశతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఓట్లు వేశామని ఆయన తెలిపారు. కెసిఆర్ నాడు చేసిన మోసం నేడు రేవంత్ రెడ్డి కూడా చేస్తాడా అన్న అనుమానం మాలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు సరిగా లేదని బ్యాంక్ అకౌంట్ సరిగా లేదని కొర్రీలు పెడుతూ రుణమాఫీ చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఈ నెల 30 తారీఖు వరకు రుణమాఫీ జరగకుంటే రాష్ట్రంలోని రైతులు తిరగబడతారని ఆయన తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉందని అవకాశం ఇవ్వడం రైతుగా మా బాధ్యత 30 తారీఖు వరకు మా సమస్యలు పరిష్కరించి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

